క్లుప్తంగా

శ్రీనివాస్ యాదవ్ ఎన్నికపై హర్షం



కారెంపూడి: ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కారెంపూడి తహసీల్దార్ జి.శ్రీనివాస్ యాదవ్ ఎన్నిక పట్ల కారెంపూడి మండల రెవెన్యూ ఉద్యోగులు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చేబ్రోలు కృష్ణమూర్తి ఎన్నిక పట్ల కూడా వారు హర్షం వ్యక్తం చేశారు. మండల వీఆర్వోల సంఘం నాయకులు, మండల వీఆర్ఏలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, డీటీ కీర్తిసుధా స్రవంతి తదితరులు అభినందనలు తెలిపారు.

రామాలయంలో చోరీకి యత్నం

కారెంపూడి: మండలంలోని లక్ష్మీపురం గ్రామం నడి బొడ్డున ఉన్న సీతారామస్వామి దేవాలయం తాళాలు ఆదివారం రాత్రి దొంగలు పగుల గొట్టారు. ఆలయం లోపలకి వెళ్లి వెతికారు. ఆలయంలో స్వామి వారి విలువైన అలంకార వస్తువులు ఏమీ లేవని అవన్నీ బయట వేరే చోట ఉండడంతో సొత్తు ఏమీ పోలేదని గ్రామ పెద్దలు తెలిపారు. కారెంపూడిలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో దొంగలు పడిన ఘటన మరువక ముందే లక్ష్మీపురం గ్రామంలో ఈ ఘటన జరిగింది.

దూరవిద్య ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

గురజాల : 2023–24 విద్యా సంవత్సరానికి గాను దూరవిద్య ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు ఆశలత ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరే విద్యార్థులు అక్టోబర్ 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతికి 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్‌కు 15 సంవత్సరాలు నిండి వుండాలన్నారు. మరింత సమాచారం కొరకు 9398710992ను సంప్రదించాలన్నారు.

జాతీయ సైన్స్ సెమినార్‌లో స్కాలర్ విద్యార్థులు



పిడుగురాళ్ల: విశాఖపట్నంలోని ఆంధ్రయూనివర్సిటీలో జరిగిన జాతీయ సైన్స్ సెమినార్‌లో స్కాలర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొని ప్రసంగించారని స్కాలర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎ.ఆవుల జనార్ధన్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ సైన్స్ సెమినార్‌లో పల్నాడు నుంచి స్కాలర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారని, విద్యార్థుల ప్రసంగాన్ని ఆంధ్రయూనివర్సిటీ వీసీ ప్రసాద్‌రెడ్డి అభినందించారని తెలియజేశారు. సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థులను స్కాలర్ యాజమాన్యంతోపాటు, అధ్యాపకులు, స్నేహితులు, తల్లిదండ్రులు అభినందించారు.

335 మద్యం బాటిళ్లు స్వాధీనం

గురజాల : అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీన పరచుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ జయరాం తెలిపారు. దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో చైతన్యగోదావరి గ్రామీణా బ్యాంక్ వద్ద ఏలిశెట్టి శ్రీకాంత్ ఇంటి సమీపంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయగా 335 మద్యం బాటిళ్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

పద్మనాభ శర్మ సేవలు ప్రశంసనీయం



రెంటచింతల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జూలకంటి వెంకట అనంత పద్మనాభ శర్మ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ చేసిన సేవలు ప్రశంసనీయమని జిల్లా అభివృద్ధి అధికారి యార్లగడ్డ మహాలక్ష్మి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏవోగా పదోన్నతిపై వెల్దుర్తి మండల ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్తున్న పద్మనాభ శర్మకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడారు. క్రమశిక్షణతో విధులకు హాజరవుతూ పనిచేసే వారికే మంచిగుర్తింపుతో పాటు పదోన్నతులు లభిస్తాయన్నారు. ఇప్పటి వరకు మాచర్ల, దుర్గి, నూజండ్ల, గురజాల, రెంటచింతలలో మొత్తం 30 ఏళ్ల సర్వీస్ కాలంలో నిబద్ధతతో విధులు నిర్వహించారన్నారు. అనంతరం శర్మను వారు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయచంద్ర, వైఎస్సార్ సీపీ బీసీ నాయకులు బొంకూరి తిరుపతిరావు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

వాడవాడలా గాంధీ జయంతి



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు

మాచర్ల: భారతదేశ చరిత్రలో అహింసా మార్గంలో దేశానికి స్వేచ్ఛను ప్రసాదించిన జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శవంతమైన వ్యక్తి పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ జయంతిని పురస్కరించుకొని లాడ్జిల సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని కోదండ రామాలయం వద్ద గాంధీ, స్వర్గీయ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహనీయుని చరిత్ర మరువలేనిదన్నారు. ఆయన కన్న కలలు నిజం చేస్తూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యంలో భాగంగానే సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి గ్రామంలోని ప్రజలకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, మున్సిపల్ వైఎస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డు చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, శ్రీనివాసశర్మ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షులు కంభంపాటి అమర్, కొత్తమాసు బ్రహ్మారావు, రంగా చెన్నయ్య, మారం వాసు, అఖిల భారత వాసవి సత్ర సముదాయాల సలహా సభ్యులు చిల్లంచర్ల సత్యం, వాసవి క్లబ్ రీజనల్ సెక్రటరీ తిరివీధి నాగేశ్వరరావు, కంభంపాటి అనిల్, చుండూరు శ్రీనివాసరావుల్లు తదితరులున్నారు.

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ..

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, మహిళా అధ్యక్షురాలు మేడా వెంకటలక్ష్మీల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

మార్కెట్ యార్డులో..

పట్టణంలోని మార్కెట్ యార్డులో యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతిని జరిపారు. వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, ఆత్మకూరి నారాయణ, గోళ్ళ జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో..

పట్టణంలోని కృష్ణవేణి స్కూల్‌లో ఉపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గాంధీజీ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు.

నారాయణ స్కూల్‌లో..

పట్టణంలోని నారాయణ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంటచింతలలో..

రెంటచింతల: జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడలలో నడిచి ఆయన ఆశయసాధనకు కృషిచేద్దామని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, జిల్లా అభివృద్ధి అధికారి యార్ల మహాలక్ష్మి, జెట్టిపాలెం గ్రామ సర్పంచ్ దావులూరి ఉదయకుమారి రమేష్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు యేచూరి వెంకట సైదయ్య అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, జెట్టిపాలెం గ్రామంలో సర్పంచ్ దావులూరి ఉదయకుమారి రమేష్, స్థానిక రామాలయం సెంటర్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహాత్ముని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నాళం నర్సింహారావు, గుంటక కాశిరెడ్డి, మనిగండ్ల మల్లిఖార్జునరావు, నారాయణపురం శ్రీనివాసరావు, ఆకుల నర్సింహారావు, ఎ.సాగర్, బద్దిగం అప్పిరెడ్డి, లేళ్ల నాగేశ్వరరావు, నాళం పెదబాబు, గాదె లూర్ధుమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాచవరంలో గాంధీ జయంతి

మాచవరం: మండలంలోని పలు గ్రామ సచివాలయాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటాలకు , విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీజి త్యాగాలు మరువలేనివి

దుర్గి: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఏసూరి సాయిశంకర్ హాజరయ్యారు. అహింస అనే ఆయుధంతో స్వాతంత్రాన్ని సాధించిన మహనీయుడని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పలు గ్రామాలలో గాంధీ జయంతిని నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. సర్పంచ్ గొంది నాసరయ్య, ఎంపీటీసీ పసుపులేటి వెంకట రామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, ఏపీఓ జి.వెంకటేశ్వర్లు, పలువురు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలమే స్వరాజ్యం

గురజాల : మహనీయుల త్యాగాలు, నిస్వార్థ సేవా ఫలితమే దేశ స్వరాజ్యం అని రెవెన్యూ డివిజన్ అధికారి కె.అద్దెయ్య అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. సబ్ జైలు నందు గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖైదీల సంక్షేమ దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 10వ అదనపు జిల్లా జడ్జి జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మీసాల దానియేలు, స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో నగర పంచాయతీ వైస్ చైర్మన్ మన్నెం కన్యకుమారి ప్రసాద్, బొగ్గవరపు అక్కేశ్వరరావు ఆధ్వర్యంలో, బీజేపీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. సబ్ జైలర్ సుబ్బారెడ్డి, బీజేపీ మండల కన్వీనర్ యక్కలూరి రామకృష్ణ, పెనుగొండ అమృత లింగేశ్వరరావు, పిండి రామాంజనేయులు తదితరులున్నారు.



మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జిల్లా అభివృద్ధి అధికారి

కారెంపూడిలో మహాత్ముని జయంతి

కారెంపూడి: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కారెంపూడి గ్రామ సచివాలయం 1లో గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య , ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఇదిలా ఉంటే గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్ముని జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. పేటసన్నెగండ్ల గ్రామ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, సర్పంచ్ జవ్వాజి నాగేంద్రం, ఎంపీటీసీ గాడిపర్తి రమాదేవి తదితరులు పాల్గొని మహాత్మునికి నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలలో మహాత్ముని జయంతిని స్థానిక ప్రజాప్రతినిధులు ఉద్యోగులు నిర్వహించారు.

పిడుగురాళ్లలో గాంధీ జయంతి వేడుకలు

పిడుగురాళ్ల: మహాత్మాగాంధీ ఎంతో మందికి ఆదర్శమని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే తరాలు ఆయనను గుర్తుంచుకునేలా మనం నడచుకోవాలని, ఆయన చూపించిన శాంతి, అహింస ఆయుధాలుగా ప్రతి ఒక్కరూ నడిచే విధంగా చూడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో...

ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఐలాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం గాంధీ జయంతిని జర్నలిస్టు డేగా ప్రకటించాలని యూనియన్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ గాంధీజీ చూపించిన బాటలో ప్రతి ఒక్కరూ నడస్తున్నారని, ఇతర దేశాలు ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తున్నాయని తెలియజేశారు. అనంతరం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.



తురకపాలెంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ అల్లాభక్షు, సచివాలయ సిబ్బంది



దాచేపల్లి నగర పంచాయతీ కార్యాలయంలో ..



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని యూటీఎఫ్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గుబ్బా విజయసారధి, రాష్ట్ర కౌన్సిలర్ ఖాశీం పీరా, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ షేక్ జమాల్, మండల అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ ఆశయ బాటలో నడవాలి

దాచేపల్లి : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య అన్నారు. గాంధీ జయంతిని నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ వేల్పూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్లు కొమెరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్‌బాషా, కౌన్సిలర్లు చాట్ల క్రాంతికుమార్, నాగుబండి గురువులు, వందనపు వెంకట్రామయ్య, దేవళ్ల లక్ష్మీప్రసన్న, మందపాటి వీరారెడ్డి, ఈదా వెంకటరెడ్డి, శ్రీరాం పొలు, షేక్ షరీఫ్, కో ఆప్షన్ సభ్యులు గుంజా వెంకట్రామయ్య, సయ్యద్ రఫీ, వేల్పుల ధర్మదేవ్, నాయకులు ఐనాల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి

వెల్దుర్తి: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శిరిగిరిపాడులో నిర్వహించారు. గాంధీజీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చపారవు లచ్చిరెడ్డి, ఈఓపీఆర్‌డి మకట్‌లాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు లింగాల రాఘవాచారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెంటచింతలలో 175వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం



రెంటచింతల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ పీఆర్కే

రెంటచింతల: కుల, మత, రాజకీయ, ప్రాంతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందచేస్తున్న ఘనత దేశ చరిత్రలో ఒకే ఒక్క సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సీఎం జగన్ తలపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం 42వ సచివాయంలో 175వ రోజు అంతోనివారి కాలనీలో పీఆర్కే పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేస్తూ ప్రతి గడపకు వెళ్లి సీఎం జగనన్న అందచేస్తున్న సంక్షేమ ఫలాలను గణాంకాలతో సహా వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నారన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందచేయడానికే సచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. జగనన్న పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని తెలిపారు. ఒక్కొక్క కుటుంబానికి ఏపీ సంక్షేమ పథకం ద్వారా ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరిస్తూ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే 2024 సార్వత్రిక ఎన్నికలలో సీఎం జగన్‌కు మీ ఆశీస్సులు అందించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధే లక్ష్యంగా మూడు రాజధానుల ఏర్పాటుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. అధికార దాహంతో కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ పేద ప్రజల జీవితాలను నాశనం చేసిన ద్రోహిగా, చరిత్ర హీనుడిగా చంద్రబాబు మిగిలిపోతారన్నారు. కాలనీలో ఒక్కొక్క కుటుంబం రూ.1.50 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ పూజల పుష్పావతిరామయ్య, ఉప సర్పంచ్ పేర్ల చాడమ్మ, జెడ్పీ వైస్ చైర్మన్ శాంతిరెడ్డి నర్శిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్.భాస్కర్ రెడ్డి, జేసీఎస్ పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ మోర్తల ఉమ, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, దుర్గి మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నేతలు మర్రి లూర్ధురాజు, బొల్లెద్దు ఇన్నయ్య, బి.సంపూర్ణమ్మ, పేర్ల ముత్తయ్య, ఏరువ విజయ్‌రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి తగిన గుర్తింపు



ప్రభుత్వ విప్ పిఆర్కే, పివిఆర్, పోలా శ్రీనులను సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు



ప్రభుత్వ విప్ పిఆర్కే, పివిఆర్‌లను సత్కరిస్తున్న కోట్ల పాపిరెడ్డి తదితరులు

మాచర్ల, వెల్దుర్తి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు వాటంతటవే వస్తాయని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు అన్నారు. పట్టణంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన పోలా శ్రీనివాసరావు సేవలను గుర్తించి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జోనల్ ఇన్‌చార్జి వెంకట్రామిరెడ్డిలు పోలా శ్రీనివాసరావును పట్టణ అధ్యక్షులుగా ఎంపిక చేయటం పట్ల పలువురు పట్టణ ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో ర్యాలీగా పోలా శ్రీనివాసరావుతో కలసి వెళ్లి ఆర్యవైశ్యులు, మండల పార్టీ అధ్యక్షుడుగా నియమితులైన కోట్ల పాపిరెడ్డితో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పీఆర్కే, పీవీఆర్‌లను సత్కరించారు.పీఆర్కే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ పార్టీ అధిష్టానం ఎప్పుడూ గుర్తిస్తుందని అన్నారు. ప్రతిపక్షంలో సైతం కౌన్సిలర్‌గా పనిచేసిన పోలా శ్రీను సేవలు గుర్తించటం వల్లనే పార్టీ సముచిత స్థానాన్ని అందించినట్లు చెప్పారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన కోట్ల పాపిరెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేశారని, అందుకే పాపిరెడ్డికి మండల పార్టీ అధ్యక్ష పదవి వచ్చిందన్నారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వెల్దుర్తి మాజీ సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులున్నారు.

వలంటీర్ సేవా గుణం



పింఛన్ అందిస్తున్న వలంటీర్ సంపూర్ణ



నరసరావుపేట వైద్యశాలలో పింఛన్ అందిస్తున్న వలంటీర్

కారెంపూడి: మండలంలోని నరమాలపాడు గ్రామ వలంటీర్ రామ్మడుగు సంపూర్ణ తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఆమె గ్రామంలో పింఛన్ల పంపిణీ చేస్తున్న క్రమంలో ఇద్దరు పింఛన్‌దారులు నరసరావుపేట హాస్పటల్స్‌లో ఉన్నట్లు తెలుసుకుని సోమవారం నరసరావుపేట వెళ్లి వృద్ధాప్య పింఛన్లు అందించారు. బూసరి యలమంద కిడ్నీ సంబంధిత వ్యాధితో, కనపర్తి సైదయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.వలంటీర్ వారికి పింఛన్ డబ్బులు అందించి వృత్తిపట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు.

గురజాల : వలంటీర్ చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తున్నాయి. వలంటీర్ వ్యవస్థ ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. గతంలో పింఛన్ తీసుకోవాలంటే గ్రామ పంచాయతీల వద్ద రోజుల తరబడి వేచిచూడాల్సివచ్చేది. కానీ నేడు చికిత్సలు పొందుతున్న వారికి సైతం వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందిస్తున్నారు. పట్టణానికి చెందిన చింతకాయల వెంకయ్య నరసరావుపేట జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సచివాలయం 2 పరిధిలోని వలంటీర్ బంకా శాంతి వైద్యశాలలోనే పింఛన్ అందించారు.

గణేష్ లడ్డూ రూ. 1.20లక్షలు

దుర్గి: వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మండల కేంద్రమైన దుర్గిలో వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఉంచిన విగ్రహానికి గత 15 రోజులుగా మంగళగిరి అనిల్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వినాయకుని విగ్రహం వద్ద లడ్డూను కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకుడు వెలిదండి చంద్రజ్యోతి రూ.1.20 లక్షలకు దక్కించుకున్నారు. వినాయకుని విగ్రహం పై ఏర్పాటు చేసిన కరెన్సీ నోట్లను అడపాల రాజేంద్ర శ్రీనివాస్ రూ. 40వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డప్పు వాయిద్యాలు, పాటకచేరీలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. బాణసంచా పేలుస్తూ యువతీ యువకులు, మహిళలు, పెద్దలు ఆనందోత్సాహాల మధ్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించి బుగ్గవాగులో నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. కార్యక్రమంలోగ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి



దుర్గి: అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుంటూ ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛతా హీ సేవా, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు, ప్రణాళిక ప్రక్రియ, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సోమవారం ధర్మవరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో వక్తలు పేర్కొన్నారు. గ్రామ సభ ఉద్దేశాలను పంచాయతీ సెక్రటరీ టి.శివకుమార్ వివరించారు. వర్మీకంపోస్టు, వివిధ పథకాలను సభకు హాజరైన ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని 4వ తేదీ బుధవారం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక ఎంపీపీ పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపుకు ప్రతి ఒక్కరూ హాజరై తమ ఆరోగ్య విషయాలపై పరీక్షలు, తదితర మందులను ఉచితంగా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ అరిగెల కొండలు, ఎంఆర్‌సీ ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

వెల్దుర్తి: మండలంలోని శిరిగిరిపాడు, గంగలకుంట గ్రామాలలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డీఈ హరిబాబు సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పై రెండు సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతులు నిర్వహిస్తున్నందున విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

త్రైత సిద్ధాంతంపై అవగాహన

దాచేపల్లి : శ్రీకృష్ణుడు భగవానుడేనని త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఘడియం పెద్దరెడ్డి అన్నారు. దాచేపల్లిలో సోమవారం త్రైత సిద్ధాంతంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. శ్రీకృష్ణుడి జీవిత చరిత్ర గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కొలా శ్రీనివాసరెడ్డి, ఎలిశెట్టి రమేష్, పగడాల రామయ్య, చల్లగుండ్ల భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రూ. 18 కోట్లతో కోనంకి గ్రామ అభివృద్ధి

నాడు రూ. 4. 33 కోట్లతో
నేడు రూ. 17.79 కోట్లతో



పిడుగురాళ్ల: కులం, మతం, ప్రాంతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని గురజాల శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు అన్నారు. మండలంలోని కోనంకి గ్రామంలో సచివాలయం, పశువుల హాస్పటల్, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాలు పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ టీడీపీ హయాంలో కంటే కోనంకి గ్రామంలో మూడు రెట్లు వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. నాడు రూ. 3.70 కోట్ల లబ్ధి చేకూరితే నేడు నవరత్నాల ద్వారా రూ.12. 30 కోట్లు గ్రామ ప్రజలకు అందిందన్నారు. నాడు సీసీ రోడ్లు, బిల్డింగ్ పనులు రూ. 60 లక్షలకు చేస్తే నేడు సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, సచివాలయం ద్వారా రూ. 4. 50 కోట్ల నిధులతో అభివృద్ధి చేపట్టామని వారు అన్నారు. గత టీడీపీ పాలనలో ఐదు సంవత్సరాల్లో మంచినీటి కోసం రూ. 2 లక్షలు ఖర్చు పెడితే అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.90 లక్షలు ఖర్చు పెట్టబోతుందన్నారు. నాడు గ్రామంలో అభివృద్ధి శూన్యమని, నేడు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామని వారు అన్నారు. వచ్చే మార్చి నాటికి కోటితో ప్రతి ఇంటికి కృష్ణజలాలు అందిస్తామని వారు అన్నారు. హైస్కూల్ విద్యను అందించేందుకు రాబోయే ఏడాదిలో హైస్కూల్‌ను నిర్మిస్తామని వారు తెలిపారు.

తాళ్లపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశువైద్యశాల...

తాళ్లపల్లి సరస్వతమ్మ రామిరెడ్డి ఫౌండేషన్ ద్వారా గ్రామానికి 18 సెంట్లతో ప్రభుత్వ వైద్యశాలు నిర్మించి ప్రభుత్వానికి అందించటం ఎంతో మంచిదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాడిపరిశ్రమ అభివృద్ధికి అమూల్‌ను తీసుకువచ్చారని, ప్రతి గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం తాళ్లపల్లి పౌండేషన్ వ్యవస్థాపకులు బాలగంగాధర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డిలను ఎమ్మెల్యే కాసు మహేష్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సన్మానించారు. మాజీ జెడ్పిటీసీ వీరభద్రునిరెడ్డి, మండల అధ్యక్షులు చల్లా పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు పొందిన వారు మరింతగా పని చేయాలి



పిడుగురాళ్ల: అవార్డులు పొందిన వారు మరింతగా పని చేయాలని, ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. గాంధీజీ ఆలోచనలకనుగుణంగా పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. పిడుగురాళ్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వర్కర్లు నిరంతరం కష్టపడుతున్నారని, వారి కష్టానికి విలువ కట్టలేమని అన్నారు. అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.